# కోవిడ్

## నానీలు

⁕

హర్షవర్ధన్

**రేయ పబ్లికేషన్**
హైదరాబాద్
2020

***Covid Naaneelu***

By **Harshavardhan**

| | | |
|---|---|---|
| *First Published* | : | December, 2020 |
| *For Copies* | : | Harshavardhan<br>#203, Chamudeshwari Apts,<br>Sunder Nagar, Plot-24,<br>Hyderabad - 500 038<br>Cell: 9949992880<br>harsha2880@gmail.com |
| *e-book* | : | www.kinige.com |
| *Price* | : | Rs. 70 /- |
| *DTP* | : | G. Srilaxmi<br>Cell: 9866346070 |
| *Layout &<br>Cover Design* | : | Deccan Studios<br>Hyd, Cell: 9666699078 |
| *Printed at* | : | Karshak Art Printers,<br>APHB, OU Road, Vidyanagar, Hyd - 44,<br>Cell: 9866661478, Ph: 040-27618261 |

# అంకితం



జీవనయానంలో
మానవీయ కాంతుల్ని వెదజల్లి
మనసులో శాంతిని నింపుకుని
మరోలోకంలో ఉదయించిన
మానవతా మూర్తి **వి. భాస్కర్** (ఐ.ఏ.ఎస్) **సార్**
దివ్య స్మృతికి నివాళులర్పిస్తూ

మీ

**హర్ష**

*"That best portion of a man's life,*
*his little, nameless, unremembered*
*acts of kindness and love"*

*- William Wordsworth*

# మాస్క్‌లోని మాటలు

**- డా.ఎన్.గోపి**

హర్షవర్ధన్‌గారు నాకు అత్యంత ప్రియమిత్రులు, ఆత్మీయులు. మిత్రమండలిలో పెట్టని దీపంలా వెలిగే ప్రియం భావుకులు. 2017లో వైజాగ్‌లో వారి పదవీ విరమణకు ముందు 'నానీకెరటాలు' ప్రచురించారు. ఆ తర్వాత అమెరికా వెళ్లినప్పుడు 'అమెరికా నానీలు' రచించారు. ఇది ముచ్చటగా మూడో నానీల సంపుటి. గత పదినెలలుగా ఈ ప్యాండమిక్ లోకాన్ని ఎట్లా అతలాకుతలం చేస్తున్నదో మనందరి అనుభవంలో ఉన్నదే. మన మనుస్సుల్ని ఎంతగా కలత చెందిస్తున్నదో తెలిసిందే. మరి మేధోనిధీ, హృదయ సంపన్నుడైన హర్షవర్ధన్‌గారిని 'కూసింతసేపైనా కూకుండనిస్తుందా!' దాని ఫలితమే 'కోవిడ్ నానీలు'.

ఈ 108 నానీలు సంఖ్యాపరంగా శతకమే అయినా భావశబలితం దృష్ట్యా సహస్రాధిక స్పందనాభరితం. ఇవి కరోనా రుతువులో పూచిన నానీ పుష్పాలు. వీటి పరిమళం మిశ్రమానుభూతుల సంగమం. ఈ నానీల్లో ప్రధానంగా వున్నది విషాద హాస్యం. ఈ మాట పరస్పర విరుద్ధంగా

అనిపించవచ్చు. కానీ ఇది నిజం. ఏకకాలంలో విషాదం, నవ్వు తెప్పించుగుణం వీటిలో వుంది. ఏడవలేక నవ్వటం అన్నమాట. వ్యంగ్యం కాదు. వ్యంగ్యమంటే గుచ్చుకోవచ్చు. ఇది అట్లాకాదు. నిస్తేజమైన చిరునవ్వు.

శ్రీశ్రీ రావిశాస్త్రిగారి 'సారాకథలు' గురించి రాస్తూ ఓ కథ ముగింపు చదివి, నవ్వాలో ఏడవాలో తెలియదన్నాడు. దానికి విమర్శకావతారమెత్తి 'రసన' అని పేరు పెట్టాడు. ఏకకాలంలో రెండు రసాల అనుభూతి అన్నమాట. కాని శాస్త్రీయంగా ఇది సాధ్యంకాదు. రసానికీ రసానికీ మధ్య కాలికంగా భేదం వుంటుంది. కాని తేడా కనిపించనంత స్వల్పకాలమని ఇక్కడి తాత్పర్యం. నరకాసురవధ ఘట్టంలో పోతన యుద్ధంలో సత్యభామను వర్ణిస్తూ రాసిన 'పరుజూచున్ వరు జూచు' అనే పద్యం దీనికి తార్కాణం. చార్లీచాప్లిన్‌లాంటి విషాద హాస్యం ఈ నానీల్లో వుంది. చార్లెస్ డికెన్స్ నవలల్లో ఈ రసముందని శ్రీశ్రీయే అన్నాడు. కన్యాశుల్కం నాటకం పైకి హాస్యమే గాని లోపల బీభత్సరస ముంటుంది. ఈ నేపథ్యంలో హర్షవర్ధన్ నానీలను ఆస్వాదిద్దాం. వీటిని ఉదాహరించి వివరించడానికి పూనుకోవడంలేదు.

ఈ కోవిడ్ పాడుగాను! ఇంకెన్ని రోజులుంటుందో! చివరికొచ్చిం దంటున్నారు. ఈ నానీల పుణ్యమా అని మంచిరోజులు వస్తే బాగుండును.

హర్షవర్ధన్ గారికి దూరంనుంచే ఆలింగన చందనాలు, ఏ కోవిడ్‌కూ దొరకని ప్రేమామృత భావమాధురులతో ముగిస్తున్నాను.

*15.12.2020*
హైదరాబాద్

◆◆◆

# నానీల వాక్సినేషన్

- డా.ఎస్.రఘు

కాలం క్యాలండర్‌లో ఆరు ఋతువులే వుంటాయి. ఈ సంవత్సరం మాత్రం ఒక్క కరోనా ఋతువే భూగోళాన్ని ఆవరించింది. కనిపించని వైరస్‌ను ఎదుర్కొవటానికి మనిషి అనేక వ్యూహాలను అల్లుకుంటూనే వున్నాడు. కాలంపెట్టే పరీక్షలకు మించి కోవిడ్ కొత్తపరీక్షలను పెడుతూనే వుంది. వీటన్నింటి మధ్య కవులు కరోనా ఇతివృత్తంతో కవిత్వంరాస్తూ ప్రజలకు ఉపశమనాన్ని ఇవ్వడానికి నిర్విరామంగా ప్రయత్నిస్తూనే వున్నారు. ఆ వరుసలో ఈ 'కోవిడ్ నానీల' ను కొత్తరకం ఔషధంగా నిక్షేపంగా అందుకోవచ్చు. హర్షవర్ధన్‌గారు నానీల ప్రక్రియా కవిత్వశాలలోంచి హాస్యవ్యంగ్య రసాయనాల సమ్మేళనంతో బతుకుబాధలను తరిమివేసే ఈ నానీల రచనా ప్రయత్నం సానుకూల ఫలితాలనే అందిస్తుంది.

హర్షవర్ధన్‌గారు ఎక్కడికి వెళ్ళినా ఊరకే తిరిగిరారు. విశాఖపట్టణం నుండి వస్తూవస్తూ 'నానీల కెరటాల'తో ముంచెత్తారు. అమెరికాలో వుంటూనే అమెరికన్ల జీవితాలను ఎక్స్‌రే తీసి ఇక్కడ 'అమెరికా నానీలు'గా

ఆ అనుభవాలను మనకు పంచారు. భారతీయ ఆలంకారికుడు ఆనంద వర్ధనుడికంటే తీసిపోయానా అంటూ 'సహృదయ సాంగత్యాల' తో జనహర్ష వర్ధనుడయ్యాడు. ఇక లోకసంచారం చేస్తున్న వైరస్‌ను వదిలిపెడతారా?

"మా నమస్కారాన్ని / సంస్కరించిన

*కరోనా నీకిదే/ మా నమస్కారం"*

అంటూ వైరస్‌కే మస్కాకొడుతూ దాన్ని తిడుతున్నాడా? పొగుడు తున్నాడా? అనే తికమకలతో కోవిడ్‌కె కంగారు పుట్టించారు ఈ నానీల్లో. వ్యంగ్యం రెండంచుల పదునైన కత్తి. సరిగా తిప్పకపోతే రసాభాసా రక్తపాతమే. ఆ ప్రమాదపు అంచులకు దూరంగా రసోల్లాసం కలిగేటట్లు కరోనాతో ఫుట్‌బాల్ ఆడుకున్నారు కవి.

ఈ కోవిడ్ నానీలు పైకి సరళంగా కనిపిస్తూనే బతుకులో పేరుకుపోయిన గరళాన్ని రుచిచూపిస్తాయి.

"వలసజీవుల/ స్వేదాశ్రువుల్తో

*రాదారులన్నీ/ ఉప్పు సముద్రాలే"*

ఈ ఒక్కనానీ చాలు. కోవిడ్ మానవాళి జీవితాల్లో సృష్టించిన అనేక ప్రళయాల్ని, ఉప్పెనల్ని తెలుసుకోవడానికి.

ఈ వైరస్ ప్రమాదంనుండి తప్పించుకోవడానికి అందరం ఇళ్ళకే పరిమితమైనవేళ డాక్టర్లు క్షేత్రస్థాయిలో ముందువరుసలో నిలబడి వీరోచితంగా పోరాడారు. హర్షవర్ధన్ గారి పెద్దబ్బాయి డా॥ సందీప్ అమెరికాలోని వాషింగ్టన్ మెడ్‌స్టార్ హాస్పిటల్ సెంటర్‌లో క్రిటికల్‌కేర్ ఫెలోగా ఈ వైరస్ విజృంభణ సమయంలో క్లిష్టమైన సేవలను అందించాడు. అక్కడ హాస్పిటల్లో గంటగంటకూ మరణాలరేటు పెరుగుతున్న దశ, అనేక షిఫ్ట్‌ల్లో, అవిశ్రాంతంగా పనిచేస్తున్నా ఫలితం కనిపించడంలేదు. ఒక

నిస్సహాయస్థితి, వైరాగ్యం ఆవరించకుండ, అంతర్మథనం చెందుతున్న మనోస్థితి. మరోవైపు బెంగుళూరులో ఉద్యోగం చేస్తున్న వారి చిన్నబ్బాయి తేజ కోవిడ్ లక్షణాలతో సెల్ఫ్ క్వారంటైన్‌లోకి వెళ్ళిపోయాడు. ఒక చిన్న గదిలో ఎన్నెన్నో తాత్విక ఆలోచనలు ముసురుకున్నాయి. వాటన్నింటిని ఫోన్లో తల్లిదండ్రులతో పంచుకున్నాడు. ఒకరు డాక్టరుగా, మరొకరు పేషంటుగా కరోనా వైరస్‌తో పోరాడుతున్నారు. ఇక్కడ హైదరాబాద్‌లోని ఈ కవి తండ్రి అంతర్గత అలజడులను ఏ భూకంప లేఖిని రికార్డు చేయగలదు? అంతటి బలమైన నేపథ్యంలో తనదైన శైలిలోంచి ఈ కోవిడ్‌నానీలు ఆవిర్భవించాయేమో. అందుకే కొన్ని నానీల్లో ఆ వేదనాగాఢత కనిపిస్తుంది. నాన్నవి అక్షరాలయితే, పుత్రుడివి ఆయుధాలు. ఇద్దరి కరములు కరములే!

మనుషులు విస్తృతమైన పనులకు, సంచార విధులకు హద్దులు గీసుకుని స్వీయ నిర్బంధాలలో బతుకుతున్న కాలంలో ఈ 'కోవిడ్ నానీలు' మనల్ని అనేక మూలలకు తిప్పుతాయి. సానుకూల ఆలోచనలను అందిస్తాయి. తెలియని ఉత్తేజానిస్తాయి. కవిత్వం చేయవలసింది అదే కదా!

**24.12.2020**
హైదరాబాద్

◆◆◆

# కోవిడోపాఖ్యానం

కరోనా కరవడం మొదలైన మొదటి రెండు మూడు నెలలు కొత్త పెళ్ళికొడుకు, కూతురులా బాగానే ఉన్నా మెల్లమెల్లగా హనీమూన్ అయిపోయినట్లు నిపించడం షురూ అయ్యింది. చదవాల్సిన పుస్తకాలు చదివేయడం అయిపోయింది, చూడాల్సిన సినిమాలు చూడటం అయిపోయింది. మాట్లాడాల్సిన వాళ్ళతో మాట్లాడటం కూడా అయిపోయింది. ఇదుగో ఆ స్థితిలో వ్రాయడం ఒక్కటే మిగిలీ మొదలెట్టాక Hamlet లా To be or not to be అన్న మీమాంస మొదలయ్యింది. రోజూ ఒకటో రెండో నానీలు రాస్తున్నా జనం గగ్గోలు పెడుతుంటే నీరో చక్రవర్తిలా కవిత్వం వ్రాయడం పాడియేనా అనుకుని మళ్ళీ మహాకవి శ్రీశ్రీగారు కుక్కపిల్ల, సబ్బుబిళ్ళ, అగ్గిపుల్లా కాదేదీ కవితకనర్హం అన్నారుగా, మరి కరకర నమిలేస్తున్న కరోనా కవితా వస్తువు కాకపోతుందా అని సరిపెట్టుకున్న.

మా ఊరి వైపు ఒక సామెతుంది. తోచీ తోచనమ్మ తోడి కోడలు పుట్టింటి కెళ్ళిందని. లాక్‌డౌన్ పుణ్యాన ఎవరూ ఎవరింటికి వెళ్ళలేని/

వెళ్ళకూడని కాలం వచ్చిపడింది. అది పెరిగి పెరిగి అండర్ ట్రైల్‌లో ఉన్న నేరస్థుల జైలు జీవితంలా కొనసాగడంతో నానీలతో కుస్తీ తప్పలేదు. రాసినవి రాసినట్లు ఆప్తుడు, ఆశ్రిత పక్షపాతి డా.రఘుకు పంపడం తను బాగున్నాయి అనడం ఉత్సాహాన్నిచ్చినా ఎందుకైనా మంచిదని సెకండ్ ఒపినీయన్ కోసం కొంతమంది మిత్రులకు పంపగా వారు కూడా బాగానే ఉన్నట్లున్నాయి అనడంతో కొంచెం ధైర్యం చిక్కబరచుకుని నానీల నాన్న ఆప్తులు డా.ఎన్.గోపి గారి దృష్టికి తీసుకువెళ్ళగా ఎప్పటిలాగే అభయమిచ్చారు. ఇదండీ ఈ కోవిడ్ 'నానీ' ల నేపథ్యం.

ఎంత కష్టంలో ఉన్నా మనమీద మనమే జోకేసుకుని నవ్వుకుంటే కొంతలో కొంత రిలీఫ్ దొరుకుతుందనేది పెద్దలమాట. అందుకేనేమో నీళ్ళు లేని ఎడారిలో కన్నీళ్ళయినా తాగిబ్రతకాలి. ఏ తోడూ లేదనుకుంటే నీ నీడే నీకు తోడు' అన్నాడో సినీ కవి.

హేతువాదులు, నాస్తికులు దేవుణ్ణి నమ్మకపోయినా ప్రకృతి శక్తిని నమ్మవలసిందే. ప్రకృతి వికృత రూపుదాల్చితే ఏమవుతుందో మనం చూస్తున్నాం. కంటికి కనపడని శక్తి కంటికి కనిపించి, కనిపించని అన్ని పార్శ్వాలను కుదిపి మన అస్థిత్వాన్నే ప్రశ్నార్థకం చేసి ఆత్మపరిశీలనలో, ఆత్మరక్షణలో పడేసి మనం ఎంత అల్పులమో తెలియచేసింది. ప్రపంచీకరణతో ఉద్యోగాలు, వ్యాపారాలు, ప్రేమలు గ్లోబలైజయి కొరియా కోడళ్ళు, అమెరికా అల్లుళ్ళు, వియత్నాం వియ్యంకులతోపాటు కోంబో ప్యాక్‌లో భాగంగా సారస్‌లు, కోవిడ్‌లు దాపురించాయి. అనురాగాలతో పాటు రోగాలకు ప్రపంచీకరణలో మినహాయింపు లేదు అని తేలిపోయింది.

'God sends injury but He also sends Medicine' అని ఒక తత్త్వవేత్త అన్నమాట నిజమే. హేతవాదులు దీనిని అంగీకరించకపోయినా

దైవం మానుషరూపేణా అన్నట్లు శాస్త్రవేత్తలు వాక్సిన్ కనిపెట్టేసారు. మన వేదాంతులు చెప్పిన అనిత్యమే నిత్యం అన్న సత్యాన్ని గ్రహిస్తే కరోనా కూడా అనిత్యమే అని తెలుసుకొని మనం కూడా అనిత్యమే అన్న ఎరుకతో మరింత బాధ్యతగా మసలుకుంటాం. కరోనా వైరాగ్యం కొంతలో కొంత కాలమైనా నిలిచి ఉంటే మేలు.

కరోనా కష్టాల్లో ఇంచుమించు climax కు చేరుకున్నాము. వాక్సిన్ లైట్‌హౌస్‌లా మిణుకుమిణుకు మంటోంది. కోరంటైన్‌లో ఉన్నవారికీ, ఇళ్ళకే పరిమితమైన వాళ్ళకీ ఈ నానీలు ఎండల్లో చలివేంద్రాల్లా కొంతయినా సాంత్వన్నిస్తాయన్న నమ్మకంతోపాటు, మరీ ఆలస్యమైతే పెద్దాయన ఓదార్పు యాత్రలా కాకూడదని త్వరపడడం. పదండి ముందుకు ....

మంచి మాటలతో శ్రీకారం చుట్టిన ఆప్తులు ఆచార్య గోపి గారికి, ప్రియమిత్రుడు రఘుకి, ఈ కోవిడ్ నానీల అక్షరకూర్పు చేసిన జి.లక్ష్మి, ముఖచిత్రాన్నిచ్చిన అంకుష్ చిన్నాకు, సాత్వికకు, అందంగా అందించిన కర్షక్ ప్రింటర్స్ వారికి ధన్యవాదాలు.

*18.12.2020*

హైదరాబాద్

**– హర్షవర్ధన్**

◆◆◆

బాలయ్య బాబు
కంటిచూపుతో చంపేస్తే
ఇవాళ ఎవడైనా
శ్వాసతో చంపేలాగున్నాడు

◆◆◆

వర్క్‌ఫ్రమ్
హోమ్ వచ్చినంక
ఇస్త్రీ వాళ్ళ
కడుపులు కాలాయి

◆◆◆

పెళ్ళిపిలుపులే
పెద్దసమస్య
ఇవాళా అదే
ఎవరెవర్ని పిలవొద్దని

ఏ కిరీటమైనా
శిరోభారమే
కరోనా మాత్రం
ముళ్ల కిరీటం

◆◆◆

సవరణలు
సెన్సెక్స్‌లకేనా
కరోనాపుణ్యాన
మన సెన్సెస్‌కు కూడా!

◆◆◆

మల్టీ టాస్కింగ్
అమ్మలముందు
డ్రమ్స్ శివమణీ
కుచ్‌భీనహీ!

ఎవ్వరినీ
కౌగిలించుకోవద్దు
ఏదవుతుందో
ధృతరాష్ట్ర కౌగిలి

◆◆◆

'బి' పాజిటివ్
అన్నారు అని
అదే ఫ్లోలో
కరోనాతో అనకండే!

◆◆◆

పరీక్షలన్నీ
రద్దయినాయి
ఇక మిగిలినవి
కరోనా పరీక్షలే

ఎవ్వరెదురైనా
దారివిడుము
గౌరవం కాదు
భయం

◆◆◆

అన్‌లాక్‌డౌన్
కరోనాకు
హెల్ప్‌లెస్‌లైన్లు మాత్రం
నిస్సహాయ మాత్రులకు

◆◆◆

సూట్లమ్మే వ్యాన్‌హూసన్
మాస్కులమ్ముతోంది
ఓడలు బండ్లయ్యె
వాహ్ కరోనా!

ముసుగున్నవాడల్లా
టెర్రరిస్ట్‌కాదు
మాస్క్ లేనోడు మాత్రం
కరోనిస్టే

◆◆◆

నిన్ను నువ్వు
తెలుసుకోవాలా!
కరోనా ఉందోలేదో
ముందు తేలనీ

◆◆◆

సామాజిక న్యాయం
మిథ్యే కావచ్చు
కాని సామాజిక దూరం
అక్షర సత్యం!

శనిసింగనాపూర్లో
తలుపుల్లేని ఇళ్ళు
ఆసుపత్రుల్లో
వైద్యంలేని బిల్లు

◆◆◆

అలెగ్జాండర్‌ను
మించిపోయిన
ఏక ఛత్రాధిపత్యం
కరోనాదే

◆◆◆

వర్క్ ఫ్రమ్
హోమ్ వచ్చేసినంక
ఇల్లాలి చాకిరీ
తెలిసొచ్చిందట!

పట్టిందల్లా బంగారం
దేముడెరుగు
కరోనా కాకుంటే
అదే పదివేలు

◆◆◆

షాదీఖానాలు
వెలవెల
అయితే దవాఖానాలు
కిటకిట

◆◆◆

భగవద్గీతను
ఆకళింపు చేసుకుందేమో
ట్రంప్ పట్లా
కరోనా సమధర్మమే

వలసజీవుల
తీరని వెతలు
ఎవ్వరికీ పట్టని
కన్నీటి కథలు

◆◆◆

విజన్ 2020
ఏమోగాని
ముందేమీ
కనపడ్డంలేదు బాబుగారు

◆◆◆

నెచ్చెలితో సహవాసం
పాతమాట!
కరోనాతోనే
నేటి సహజీవనం!

కషాయమా
కాషాయమా
మనల్ని రక్షించేది
ఏదో చెప్పు!

◆◆◆

పనివాళ్ళ
పనివిలువ
తెలియజేసిన
కరోనానే "బెస్ట్" టీచర్

◆◆◆

పెళ్ళికి
పూలు, పన్నీరు
నేడు మాస్క్‌లు, స్ప్రేలు
మర్యాదలు మారాయి

గుళ్ళల్లో
హస్తంప్రక్షాళయామి
ప్రస్తుతం
సర్వత్రా అదే

◆◆◆

బతికుంటే
బలుసాకు
ప్రపంచం తలపై
మృత్యువు బాకు

◆◆◆

మొండివాడు
రాజుకన్నా బలవంతుడు
కరోనా కంటే
ట్రంపూ బలహీనుడే

రోగులకు
ఆక్సిజన్
అన్ని ఆసుపత్రులకూ
అదే మరి లైఫ్‌లైన్

◆◆◆

స్విగ్గీలూ, జోమేట్లు
ఛూమంతర్
ఇళ్ళన్నీ ఇప్పుడు
'స్వ' గృహాలే

◆◆◆

కరోనా
డర్‌నా సిఖాయా
మోడీ సాబ్ భీ నహీఛుడా
శుద్ధ్ హిందీ సిఖాయా

కరోనాతో
సెల్ఫీగేమ్ వద్దు
కర్మకాలితే
కావచ్చు సెల్ఫ్‌గోల్!

◆◆◆

మేము కూడా
మార్గదర్శిలో చేరాం
మా బాబాయితో
కరోనా అతికించుకున్నాం

◆◆◆

పెళ్ళికి పిల్చినోళ్ళు
భయపడుతుంటే
పిలుపొచ్చినోళ్ళూ
గజగజే!

బ్రహ్మంగారి
కాలజ్ఞానం
నీళ్ళేం ఖర్మ
ఆక్సిజనూ కొంటున్నాంగా!

◆◆◆

జగమంత
కుటుంబం నాది
మాస్కు వేసుకున్న
జీవితం మాది

◆◆◆

చేతుల కడిగి, కడిగి
అరిగి అరిగి
పూరీజగన్నాథుని
అవతారం

వెర్రి బాబులకు
బిజినెస్ సూత్ర
మాస్కులు శానిటైజర్లు
బేఫికర్ లాభాలు

◆◆◆

తూతూమంత్రం
పెళ్ళిళ్లన్నందుకు
తథాస్తుదేవతలు
తథాస్తనేసారు

◆◆◆

అతిథిదేవోభవ
పోయిపోయి
ఆయనే కరోనిస్టేమో
శివశివ

ట్వంటీ ట్వంటీ
మేలైన లెక్కలు
ప్రభుత్వాల
కరోనా గణాంకాలే!

◆◆◆

లాక్‌డౌన్‌లో
ఎవరినైనా
అడగరాని వెర్రిప్రశ్న
"ఎక్కడున్నావే?"

◆◆◆

ఆడుతూపాడుతూ ...
పనిచేస్తుంటే
పాడుకోడానికే
నిజం అలాలేదు

దునియా ముట్టీమే
నిన్నటి మాట
గుండె గుప్పిట్లోకొచ్చింది
ఈ పూట

◆◆◆

పాతసోప్ ఒపేరాలన్నీ
బుల్లి తెరలకు
నేడు సోపులన్నీ
సింక్‌పైకి

◆◆◆

మూడు రాజధానుల
కన్ఫ్యూజన్ మనకే
కరోనాకు
ఫరక్‌పడ్లా

అదంతా
లాక్‌డౌన్ చలువే
జనం పుస్తకాల దుమ్ము
దులుపుతున్నారు

◆◆◆

ఆన్‌లైన్ పాఠాలు
పిల్లలకైతే
విషమపరీక్షలు
మేష్టార్లకు

◆◆◆

ద్వీపాంతర వాసమే
మిన్నకదా
గృహనిర్బంధ
వాసమ్ముకన్న

సిక్స్‌ప్యాక్
బాడీ బిల్డింగ్‌కన్నా
యాంటీ బాడీసే
ఎంతోమిన్న

◆◆◆

ఉరిమితే
అర్జునా! ఫల్గుణా!
తుమ్మినా, దగ్గినా
నేడు కరోనా!

◆◆◆

మనందర్నీ
అల్లాడిస్తున్నదీ
ఆయుర్వేదాన్ని
బతికించిందీ ఒక్కటే!

టూత్‌పిక్స్
స్నాక్స్ తినడానికేనా
లిఫ్టులు, ఏటిఎమ్స్
తెరవడానికిన్నూ

◆◆◆

ధూంధాం
పెళ్లిళ్లు వెళ్లిపోయాయి
జూమ్‌జూమ్ వివాహాలు
జామ్‌జామ్‌గా వచ్చాయి

◆◆◆

జగనన్న
కోవిడ్ దీవెన
ఇంటింటా
రాజన్న ఆక్సీమీటర్

పెళ్ళిళ్ళకు
పిలుపుల్లేవు
షాదీఖానోళ్ళకు
ఖానాల్లేవు మరి!

◆◆◆

ఐపియల్‌మ్యాచ్ అయినా
ఛీర్ లీడర్స్‌నయ్
ఛీర్సన్ని
గ్రాఫిక్స్‌తో సరి!

◆◆◆

నీవలెనే
పొరుగు వానిని ప్రేమించుము
దూరంనుండే
పలుకరించుము

మగధీరను తాకితే
గతజన్మమేమోగాని
ఎవర్ని తాకినా
జన్మాంతమే

◆◆◆

మా నమస్కారాన్ని
సంస్కరించిన
కరోనా నీకిదే
మా నమస్కారం

◆◆◆

ఒకప్పుడు
ప్రసూతి శ్మశాన వైరాగ్యాలు
ఇప్పుడంతటా
కరోనా వైరాగ్యమే

కోవిడ్- 19
విజన్ - 2020
వ్యాక్సిన్ - 2021
ఏమి అంకెలురా నాయనా!

◆◆◆

పెళ్ళాడ్డానికి
ధైర్యం ఉంటే సరా
పెళ్ళిళ్ళు చూడ్డానికీ
వచ్చే వారేరీ!

◆◆◆

వలసజీవుల
స్వేదాశ్రువుల్తో
రాదారులన్నీ
ఉప్పుసముద్రాలే

కాళ్ళు కడగడం
మన సంప్రదాయం
చేతులు కడగడం
విశ్వ సంప్రదాయం

◆◆◆

పిల్లల మధ్య ఎడం
కుటుంబ నియంత్రణ
మన మధ్య ఎడం
కరోనా నియంత్రణ

◆◆◆

రోగం సగమే
మిగతాది భయం
ధైర్యమే
జీవికి అభయం

అప్పిచ్చినోడ్ని
తప్పించుకునే
తారకమంత్రం
'నేను కరోనిస్టుని'

◆◆◆

ఊరినుండి
ఆకలితరిమితే
చావుభయం
ఉన్నవూరికి చేర్చింది

◆◆◆

కార్‌వాష్‌లు
అమెరికా వింత
బడుగులకు బాడీవాష్
కరోనాతంతు

మనిషి మనిషి
సాయంపోయి
మనిషంటే మిగిలింది
భయం సోయి

◆◆◆

పులినోట్లో
తలేనయం
ఇవాళ్టి డెంటిస్ట్‌ల
పరిస్థితికన్న

◆◆◆

బతికుండటం
తేలితే
బతకడం ఎట్లో
ఆనక చూసుకోవచ్చు

ఆర్యపుత్రులు
దూరం దూరమన్న
శశిరేఖ మాటే
బంగారుమాట

◆◆◆

రచయితల
నేటిరాతలన్నిటిపై
కాపీరైట్స్ మాత్రం
కరోనావే!

◆◆◆

మహమ్మారి
మహాత్మ్యంతో
ప్రతి ఇంట
ఆయుర్వేదభిషక్కు

మేడిన్‌చైనా
సరుకేదైనా
కారుచౌకని
బాగా తెలిసొచ్చింది

◆◆◆

టిక్‌టాక్, పబ్జీలను
తరిమేసాం
మిగిలిందే
మొండికేస్తోంది

◆◆◆

మూగజీవులకు
చిక్కాలేసాం
మనకూ అవే పడ్డాయి
దైవీన్యాయం అంటే ఇదే

ఏ గ్రహం
ఎక్కడున్నా
మనం స్వస్థలంలోనే
2020 గ్రహచారం

◆◆◆

మ్యుటేషన్లు
భూములకే అనుకున్నాం
ఇప్పుడు
కరోనాక్కూడానట

◆◆◆

నాకేమైనా నాలుగు చేతులు
ఉన్నాయా అనే అమ్మే
పది చేతుల
పనిచేస్తుంది

సర్వభక్షక
చైనాస్వాములు
అందర్నీ
ఆగమాగం చేశారు సాములు

◆◆◆

ముముమ్మ
ముద్దంటే చేదా?
ముద్దంటే మోజే
కాని ప్రాణాలే తీపి!

◆◆◆

గుర్తుపట్టేందుకు
పట్టనందుకూ
మాస్క్ అప్ అండ్ డౌనే
శరణ్యం

గయ్యాళి భర్త
వేదాంతట
మహమ్మారితో
ఎవరుకాదుట!

◆◆◆

కనపడని
శత్రువు పోరులో
కరిగిపోయే
శ్వేతసౌధం

◆◆◆

మెగామాల్స్
మెగా వెడ్డింగ్స్
చరిత్రలోకి ...
ఇకపై అన్నీ మినీలే!

ప్రతివొక్కర్నీ
తన సైన్యంలో
యోధుల్ని చేసిన
ఫీల్డ్ మార్షల్ కరోనా!

◆◆◆

మడి బామ్మల
మాటే వేదమయ్యింది
ఎవరైనా సరే
అసింట అసింటే!

◆◆◆

గబ్బిలమేనా అని
ఛీత్కరించారు
బ్యాట్‌మాన్
తడాఖా చూపాడు

పెద్దల పాదయాత్రలు
పదవులకోసం
పేదలవి
ప్రాణాల కోసం

◆◆◆

బిగ్‌బీలైనా
మెగాస్టార్లైనా
ఒటిటికి
దిగిపోవాల్సిందే

◆◆◆

వర్క్‌ఫ్రమ్‌హోమ్
తప్పటం లేదు మరి!
పతి పుంగవులకు
వంటబ్బింది

ఆన్‌లైన్లో
అన్నీ బాగేకాని
మరి శోభనం
ముచ్చట్లెట్లో!

◆◆◆

పొమ్మనలేక
పొగేసినట్లే
రమ్మనలేక
లింకివ్వడం

◆◆◆

మల్టీటాస్కింగ్స్
అమ్మలంతా
కాళ్లు మొక్కాల్సిన
ఆదిపరాశక్తులే

ఇల్లువిడిచిన
కరోనా వచ్చు
ఇంటిలోనే ఉన్న
పిచ్చివచ్చు

◆◆◆

ఆజ్‌కల్ 'క్యా' లన్నీ
రెండుజాగాల్నే కనబడ్తయ్
టెస్టింగ్లకు
'మందు'లకు

◆◆◆

అమెరికాలో మగ్గింగ్
చేసేటోళ్ళకంటె
హగ్గింగ్ చేసెటోళ్ళే
ఖత్రాగున్నరు

అందరికంటే
పెద్ద కష్టం
మాస్క్‌తో పెళ్ళిల్లో
సన్నాయి ఊదేటోడ్దే

◆◆◆

పెళ్ళికి పిలిస్తే
ఒక దండం
పిలవకుంటే
వంద దండాలు

◆◆◆

దించుకున్న
మాస్కులు
తాళం మరచిన
గొళ్ళాలు

టీకా తాత్పర్యాలు
పోయాయి
టీకాతాత్పార్యంతో
గాల్లో ప్రాణాలు

◆◆◆

కొత్తగా ఏదైనా
చెప్పు అంటే
రిటన్ గిఫ్ట్‌గా
పిపిఇ కిట్లన్నడు

# *Covid travails*

**– Dr. Sandeep Vangala**

In late February 2020, I received an email from the the Chief of Critical Care Medicine at Washington Hospital Center, Washington D.C. It read *"Due to the surge of COVID -19 cases expected in the next few weeks, we ask all ICU Fellows to cover more shifts in addition to scheduled rotations"*. I read the email while eating my usual Chick- Fil- a breakfast sandwich in my car on a cold winter morning after I had just finished a busy night shift in the ICU. At the restaurant no one (including me) was wearing a mask, social distancing was yet to be the norm. I thought this was an exaggerated response as we did not even have a single case of Covid-19 by then, unfortunately I couldn't have been more wrong.

Over the next few months, the patients and clinical complexity of the disease would change the way I practice medicine. What does it mean to encounter a novel disease to which there are no proven therapies? It usually started off with simple strategies to maintain adequate oxygenation, invariably would end with needing more complex invasive procedures (proning, central lines, chest tubes and ECMO).

The early months of pandemic felt like what medicine would have been in the dark ages, watching upto 12 patients die during a 12 hour shift and getting back next night to do the same. The helplessness was palpable among other physicians and nurses I worked with. A veteran ICU nurse said the following after we just lost a patient *"I know we are all going to show up to work tomorrow, despite what is happening"*. Sometimes showing up for a fight itself is all that matters.

Towards the end of 2020 multiple therapies became available: Remdesivir, Dexamethasone and most recently monoclonal antibodies and vaccines.

It was however apparent that like most things in life, inequity was a difficult pill to swallow. Take for example




Dr. Sandeep (Extrem left) with ICU team

two imaginary (but quite plausible) patients newly diagnosed with COVID-19, both of whom would meet eligibility criteria for these novel therapies:

The first is a 74-year-old semi-retired lawyer with hypertension and diabetes. He could lose a few pounds, so tries to play tennis at his club as often as possible. He gets regular check-ups in the hospital system's primary care network and has good insurance.

Second imaginary patient is a 74-year-old woman from the Dominican Republic who moved to USA five years ago to live with her daughter and grandchildren. Although she worked at a restaurant before she moved (gaining quite a few pounds with on-the-job snacking), she now finds the language barrier difficult here, so does not work. She mostly stays at home, sometimes socializing with other older people in her neighborhood who also speak Spanish.

Between the two who is more likely to call and advocate for themselves when they develop COVID symptoms and seek earlier care? Who is less likely to die from COVID?

I suspect no one needs a medical degree to answer those questions.

**Dr. Sandeep Vangala,** *M.D.,*
*Infectious diseases and*
*Critical Care Physician,*
*Stormont Vail Health*
*Topeka*
*Kansas State*

# *Covid Musings*

**– Teja Vangala**

The first month of 2020 has been eventful with a fair amount of travel. I went on a trip to the beaches of Gokarna, New Delhi for a legal conference, Mumbai and Chennai for work, and a fun road trip from Bangalore to Hyderabad to spend Pongal vacation with my niece Reya who came from Washington DC. When news of a new virus outbreak in China started circulating, I imagined it to be another regional virus which would soon be under control with little impact for someone like me sitting in Bangalore. With my accumulated earned leave I have even planned a trip to Spain and Portugal for summer vacation and believed travel plans will go on as is.

With virus transmitting into Indian cities, followed by the lock down imposition, I assumed it to be a temporary pre-emptive measure to contain the spread of the virus. With frequent extensions of the lock down and the severity of its imposition, I slowly realized that this is an unprecedented measure. As we have asked the house help and cook to stay back at home, I cheerfully shared cleaning and cooking chores with my flat mate. Apart from being a

humbling experience, it has greatly made me realize their efforts and contributions in our day to day life and how granted we take their tasks. Without much appreciation and gratitude. All the things we take for granted - cab, food, groceries at your doorstep with the press of a button as per your convenience. With all the above comforts suspended during the lock down period, walking on deserted roads to pick up groceries with lurking fear has been a surreal experience.

Thereafter, I relocated to Hyderabad in May 2019 accepting a job offer at one of the India's largest healthcare service provider. On July 2, 2020 I returned home from office with a mild sore throat. As I was about to sleep, I could only think if I had contacted the virus. On the wee hours of July 3, 2020 as I woke up with a fever and back pain, my thoughts grew intense. My gushing thoughts rushed me through people I have met over the past few days. Soon I applied for leave and quarantined myself for the next few days while figuring out if I should get myself tested for the virus. I have given my RT PCR test to clear the confusion and tested positive. While there was no immediate panic, I was only worried about risk of transmission to my family members. I home quarantined watchfully monitoring my symptoms. As I slowly got used to my quarantine life style in my 10*10 feet room, my symptoms of fever and body pains have subsided. As much as I wanted to get my mind away from COVID, most of my conversations (virtual) have revolved around COVID. Sub consciously I happened

to read a lot about the virus, the symptoms, deaths, statistics and its long term impacts. Other family members also experienced mild Covid symptoms by then.

Though ten days of self quarantine was fairly manageable, the last few days were a little difficult with bouts of panic and anxiety possibly fueled by all the COVID news and concern of family members contacting the virus. With 14 day quarantine done, I slowly started stepping out of my house with a sense of relief. A virus that seemed so far away, with it knocking your door, you are constrained to come to terms with the pandemic and accept it. To quote the English writer Virginia Woolf ***"Illness is a part of every human being's experience. It enhances our perceptions and reduces self-consciousness. It is the great confessional; things are said, truths are blurted out which health conceals."***

While I have just had a brush with pandemic, there are many other aspects of the pandemic that caught my attention. With a surge of cases causing severe stress on health care workers, and with limited ventilators/ beds available - doctors had to make the difficult calls of prioritizing which patient to attend and save and which patient to lose. The virus has hit with tremendous speed and took away so many lives with little time to understand. Apart from the millions of deaths which can never be brought to terms for the grieving families, it is saddening to see families not getting a last chance to see their loved ones and no space and time to grieve.

Like with all other laws, the covid lockdown rules and protocols seemed to apply differently for different classes of people as well. Though the virus does not discriminate, the impact of the pandemic has certainly been varied. The patient's survival chance apart from the biological factors depended on his/her ability to find timely access to a hospital bed and affordability.

Our earlier generations have lived through World Wars, Great Depression, famines and plagues. The current pandemic is certainly our generation's biggest challenge to face, understand and gear up to become more resilient.

Despite the deaths, suffering and everything else, life goes on with births, kids starting school, moving to next grade, students graduating to seek jobs, youth finding love and getting married.

***"While there's life, there is hope."*** Stephen Hawking

**Teja Vangala**

29th Dec. 2020
Hyderabad